తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

# ఎన్నికల కోడ్ అమల్లోకి



**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున సంబంధిత గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29(జనం సాక్షి ):సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,డి.పి.ఓ పార్థ సారథి తదితరులు ఉన్నారు.



**అమల్లోకి ఎన్నికల కోడ్ : కలెక్టర్ పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29(జనం సాక్షి) :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమా వలి అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమబ్వారం ప్రజావాణి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు.అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ శ్రీను, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**

నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు. మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎల్పి (ఏరోప్లెక్స్) ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం సికిందర్ సింగ్ రంధావాతో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఇండస్ట్రీ ప్రారంభోత్సవం తర్వాత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి నూతనంగా కంపెనీలు స్థాపించడం ఆనందకరమని, ఈ పరిశ్రమల ద్వారా స్థానిక నిరుద్యోగ యువతీ, యువ కులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్య ఒక ప్రాధాన్యమైన అంశమని నియోజకవర్గంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అవసరాలు కల్పించడానికి ప్రైవేటు కంపెనీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా పరిశ్రమలు స్థానిక ప్రభుత్వ పాఠశాల లకు చేయూతనిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీర్ల పల్లి శంకర్, జి. మధు సూదన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్లకు, డిపోలకు మహర్దశ

## ఎమ్మెల్యే తూడి మేఘూగా రెడ్డి

## త్వరలోనే వనపర్తి డిపో, పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 29 జనంసాక్షి**

త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారం భం కానున్నాయని, అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘూగా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 108 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా వనపర్తి బస్టాండు బస్ డిపో తో



పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునీకరణ పునరుద్ధరణ, పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని అన్నారు.

# సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం



**రాయికోడ్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన రాయికోడులోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవాలలో భాగంగా 8వ రోజైన సోమవారం శ్రీ సరస్వతి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాల యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ అర్చకులు సకారాం జోషి, సందీప్ జోషిలు పలు పూజా కార్యక్రమాలు మిగతా 4లో..

# జడ్పిటిసి బరిలో చంటి రాహుల్ కిరణ్

## రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం
## యువత అండతో ముందుకు
## పార్టీలకు అతీతంగా చంటి కే మద్దతంటున్నా పార్టీ శ్రేణులు
## గెలిపించుకుంటామంటున్న మునిపల్లి బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆశావాహులు అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి జడ్పిటిసి ఎస్సీ జనరల్ రిజర్వుడు కావడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష మునిపల్లి జెడ్పిటిసి బరిలో ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోదరుడు రాహుల్ కిరణ్ చంటి తాను కూడా మునిపల్లి జెడ్పిటిసి బరిలో ఉంటున్నానని స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.



**యువతకు ప్రోత్సాహం..**

వ్యాపార రంగంలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ యువతకు రాహుల్ కిరణ్ ప్రోత్సహిస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు మిగతా 4లో..

## వైకుంఠధామానికి వైకుంఠ కష్టాలు

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎం మద్దిలేటి**

**వీపనగండ్ల, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎర్రగు ంటలోని వైకుంఠదామానికి వైకుంఠ కష్టాలు వచ్చాయని మాల మహానాడు జిల్లా అధ్యక్షు లు ఏం మద్దిలేటి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం ప్రజావాణి కార్యక్ర మంలో మండల కేంద్రంలోని ఎర్రకుంట ప్రాంతంలో ఉన్న వైకుంఠధామానికి సరైన వసతులు లేవని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



ఎవరైనా చనిపోతే అంత్య క్రియలు నిర్వహించడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. వైకుంఠధామంలో నీళ్లతో నిండి, ముళ్ళకంప చెట్లతో, గుంతలు గుంతలుగా ఉండడంతో చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో వైకుంఠధామం ఉండడం నిరుపయోగంగా ఉందని అధికారులు చొరవ తీసుకొని పాత స్మశాన వాటికలోని వసతులు కల్పిస్తూ ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు. జెట్టి సూర్య నారా యణ, బూర్గుల నాగరాజు, అన్న దాసుల, లంకపల్లి, దేవరాజు తదితరులు కలిసి ప్రజా వాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామ ప్రజల సమస్యలు తీర్చాలని అన్నారు.

## ప్రజలకు ఆసుపత్రి సిబ్బంది అన్ని వేళలో అందుబాటులో ఉండాలి

**- డాక్టర్ వంశీకృష్ణ**



**వీపనగండ్ల, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మెడికల్ నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. స్వస్ట్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు భాస్కర్ ఫిజీషియన్ క్యాంపుకు వచ్చిన ప్రజలను పరీక్షించి తగు సలహాలు సూచనలు తెలిపారు. అదేవిధంగా టిబి వ్యాధి పరీక్షను 102 మంది చేయించుకోగా ఇద్దరు వ్యక్తులకు టీబీ ఉన్నట్టుగా గుర్తించారు. డాక్టర్ వంశీకృష్ణ ఇద్దరు వ్యక్తులకు మందులు పంపిణీ చేస్తూ తగిన సలహాలు సూచనలు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎస్ విజయ కుమారి, రామచంద్రమ్మ, ఏఎన్ఎం భారతి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత

**మల్దకల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**

దసరా నవరాత్రి ఉత్సవాలు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతి దేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్,రవి చైతన్య, ప్రద్యుమ్నులు విశేష పూజలు, హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన,మంగళ హారతులు చేశారు. సోమవారం పూజ దాతలు పలువురు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తీశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 29 జనంసాక్షి**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ ంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటిక ప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి మొత్తం 21 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవిగా బంగారు మైసమ్మ తల్లి

**జడ్చర్ల, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**

మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు సోమవారం శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనా మావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, గుండు చంద్రశేఖర్ నాగమణి దంపతులు, యాదగిరి, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్- 2లో మెరిసిన గౌని అరవింద్ కుమార్ రెడ్డి

**శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

అమ్మా,నాన్నల కష్టం చూస్తూ పెరిగారు గౌని అరవింద్ కుమార్ రెడ్డి స్వగ్రామం శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని జానంపేట గ్రామవాసి తల్లిదండ్రులు గౌని వెంకటేశ్వర్ రెడ్డి, లలితలు వ్యవసాయ కుటుంబం. అయినా ముగ్గురు పిల్లలను కష్టపడి చదివించారు. గౌని అరవింద రెడ్డి కూడా చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా కష్టపడి చదివేవారు. ఎంబీఏ పూర్తి చేసి గ్రూప్-4లో ఉద్యోగం సాధించి, వీపనగండ్ల మండలం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. తాజాగా గ్రూప్- 2లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక అయ్యారు. ఉద్యోగంలో నిజాయితీగా పని చేయడమే నా లక్ష్యమని వారన్నారు. అమ్మానాన్నలు అన్న,అక్కా, బావల సహకారంతోనే అనుకున్న లక్ష్యం సాధించానని వారు తెలిపారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 12 ఫిర్యాదులు స్వీకరణ**

**- జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 29(జనం సాక్షి)**

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. సోమవారము నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 12 ఫిర్యాదులు స్వీకరి ంచి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకం గా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాల న్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుం టూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పేట శక్తి పీఠంలో శ్రీ సరస్వతీ హోమము

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం-శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి బ్రహ్మోత్స వాలలో భాగం గా 8వ రోజు సోమవారం శ్రీ సరస్వతీ హోమం ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మంలో మంజుల గుడి పల్లి రాఘవేంద్ర దంపతులు, ప్రముఖ తెలు గు సీరియల్ నటి సంధ్యరాణి పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారికి మహానివేదన సమ ర్పణ చేస, మంగళ హారతి నిర్వహించారు.



# అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** శ్రీదేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట పట్టణంలోని అశోక్‌నగర్ లో నెలకొల్పిన అమ్మవారి మండపంలో భీమ్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సంద ర్భంగా మండప నిర్వాహ కులు మాట్లాడుతూ అశోక్ నగర్‌లో మహిళలు గత కొన్నేళ్లుగా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం అమ్మవా రి విగ్రహాన్ని ఇప్పించాలని, మండపం వద్ద జరిగే అన్నదా నానికి సహకరించాలని కోరుతూ పలువురు మహిళలు రాజ్ కుమార్ రెడ్డిని కలిసి కోరడం జరిగింది. కోరిన వెంటనే అమ్మవారి విగ్రహంతో పాటు అన్నదానానికి రూ.30 వేలను అందజేశారని గుర్తు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ఇప్పించడంతో పాటు అన్నదా నానికి సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా ముందుకు వచ్చి సహాయం చేసిన రాజ్ కుమార్ రెడ్డి సల్లంగ ఉండాలని మహిళలు దీవెనలు ఇచ్చారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ భీమ్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అమ్మవారి పూజా కార్యక్రమాలకు హాజరయ్యా మని తెలిపారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు మండప నిర్వాహకులు ఫౌండే షన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వా హకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, హన్మంతు ముదిరాజ్, ఎం.సంతోష్, శివరాజ్, వై.సం తోష్, నర్సింహనాయుడు, అశోక్ బసుదే, మహిళలు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**మల్దకల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన,మంగళ హారతులు చేశారు.సోమవారం పూజ దాతలు దామ మనోరమ,భీమరాయుడు దంపతులు పూజలు నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు.అమ్మవారికి ఒడిబియ్యం పోసి,చీర,సారె సమర్పించారు. సాయంత్రం దేవాలయంలో పద్మశాలి మహిళామణులచే సామూహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో పాల్గొని భక్తి గీతాలు,కోలాటాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళామణులు, పిల్లలు,పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పెరియార్ రామస్వామి జీవిత చరిత్రపై అవగాహన సదస్సు



**మక్తల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మక్తల్‌లో పెరియార్ రామస్వామి ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా దళిత, బహుజన, ప్రజా సంఘాలు అయన జీవిత చరిత్రపై నేడు మక్తల్ అంబేద్కర్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎమ్మార్పిఎస్ నాయకులు కర్రెం అంజి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా కర్రెం అంజి మాట్లాడుతూ పెరియార్ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, బాల్య వివాహాలను వ్యతిరేకించి, మహిళల హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. పెరియార్‌ను దక్షిణ భారత సోక్రటీస్ గా యునెస్కో ప్రశంసించిందని వారు పేర్కొన్నారు. నేడు జరిగే సదస్సుకు దళిత బహుజనులు, ప్రజలు నాయకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అయన కోరారు.

## గంగమ్మ చెంతకు గౌరమ్మ

**చిలప్ చేడ్ :** మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామంతోపాటు మండలంలోని గౌతాపూర్ సోమక్కపేట్ ఫైజాబాద్ బందాపోతుగల్ గంగారం అంతారం గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు బతుకమ్మలను తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామాలలోని ప్రధాన కూడలిలోకి ఆడపడుచులు బతుకమ్మలను చేర్చి ఆడపడుచులు బతుకమ్మ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సమీప చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



## దసరా రోజు ప్రతి ఇంటిపై కాషాయపు జెండా ఎగరాలి

- అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి

**నారాయణపేట సెప్టెంబర్ 29(జనం సాక్షి):** ఆర్ఎస్ఎస్ స్థాపించి దసరా నాటికి 100 సంవత్సరాలు పూర్తికానుండడం దేశంలోని హిందువులం అని చెప్పుకునే ప్రతి ఒక్కరు తమ ఇంటిపై కాషాయపు జెండా ఎగరవే యాలని అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రాయ క్షేత్రంలో ఆదిత్య పరాశ్రీ స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విజయదశమి చాలా గొప్పగా అందరి జీవితాల్లో భరోసానిచ్చే పండుగని అన్నారు, స్వామీజీ



మంత్రాలు, తంత్రాలు ,పూజలు, ఆచారం ,జీవన విధానం అన్నింటి గురించి చెబుతూ ఎక్కువగా దేశం, ధర్మం గురించి ఎందుకు ఎక్కువగా చెప్పు న్నానంటే భారతదేశానికి కంటికి రెప్పలా కాపాడే ఒక గొప్ప సంస్థ భరతమాతకు రెండు కళ్ళు ఉన్నట్లే ఒకటి దేశ సరిహద్దుల్లోని సైనికులు రెండవది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అన్నారు. స్వచ్ఛమైన నిష్కలమైనటు వంటి ఈ దేశానికి అసలైన పిల్లర్ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. దేశము ధర్మము జాతీయత భావాలు దేశం ఎప్పుడు సస్యశ్యామలంగా ఉండాలనీ కోరుకునేది ఒక్క ఆర్ఎస్ఎస్ మాత్రమేనన్నారు. ప్రపంచ దేశాలలో లక్షలాదిమంది సంఘ సేవ చేస్తున్నటువంటి ఆర్ఎస్ఎస్ పెద్దలకు కార్యకర్తలకు దసరా నాటికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంబాత్రయ క్షేత్రం తరపున శుభాభివందనాలు తెలిపారు.

## స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ విజయవంతం

**మల్దకల్ సెప్టెంబర్ 29(జనంసాక్షి)** స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూపారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంపుకు జిల్లా నుంచి 8 విభాగాల నుంచి 8 గురు స్పెషలిస్ట్ డాక్టర్లు, గైనకాలజీ,జనరల్ మెడిసిన్,చిల్డ్రన్ స్పెషలిస్ట్, ఆర్థోపెడిక్, సైకియాట్రీ, డెంటల్,ఆప్తమాలజీ,ఇన్ టీ, ఆర్.బి.ఎస్.కె మల్దకల్‌కు విచ్చేసి 302 పేషెంట్లకు సంబంధించిన వ్యాధులు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయగా అవసరమైన వారికి జిల్లాకు రెఫర్ చేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మామోగ్రఫి పరీక్షలు కొరకు గద్వాల స్కాన్ సెంటర్‌కు రిఫర్ చేశారు. ఈ క్యాంపుకు ఎక్కువ మంది గైనకాలజీ, పీడియాట్రిక్ పేషెంట్లు వచ్చారు. క్యాంపువిశేష స్పందన లభించింది. కార్యక్రమంలోడాక్టర్ సంధ్య కిరణ్ మై,డాక్టర్ రిజ్వాన,డాక్టర్ ప్రసూన,ప్రోగ్రాం అధికారులు పర్యవేక్షించారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్ సిహెచ్ఓ వెంకటస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విజయదశమి ఉత్సవాలకు ఆగారం ప్రకాష్ విరాళం

**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్ , 29 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక కుమ్మరి విధి అంజనేయ స్వామీ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే విజయదశమి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ రూ.40 వేలను విరాళంగా అందజేశారు. కృష్ణయ్య గౌడ్, గంజాయి రమేష్, మునుగాల బాబు, యాదయ్య, పోల్కటి శ్రీను,కుమ్మరి కొండయ్య,కుమ్మరి విష్ణు, ప్రతాప్ చెన్నయ్య,రాజు,శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం

- కన్నె పిల్లలకు సుహాసిని పూజ

**మక్తల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మక్తల్ పట్టణంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్స వాలలో సోమవారం రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం గణపతి పూజ, కళశ పూజ, అభిషేకం, అర్చన తదుపరి మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. సాయంత్రం బతుకమ్మ, సామూహిక కుంకుమార్చన, కన్నె పిల్లలకు



సుహాసిని పాదపూజ, తరువాత పల్లకి సేవ రథోత్సవం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్టా సురేష్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సేవాపక్షంలో రోడ్డు మారమ్మతులు

**శివ్వంపేట సెప్టెంబర్ 29 జనంసాక్షి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మామిడి నర్సారెడ్డి ఆధ్వర్య ంలో పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం నుంచి బొబ్బిలి చెరువు వరకు ఉన్న బాటదారిని నర్సా రెడ్డి సొంత ఖర్చులతో సోమవారం మరమ్మతులు చేపట్టి,




దారిని ఆధునికరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అలాగే బతుకమ్మ పండుగను పరిష్కరించుకొని మహిళలు బతు కమ్మలు ఎత్తుకొని చెరువులో నిమజ్జనం చేయడానికి దారి అను వుగా ఉండేందుకు ఈ రోడ్డును జేసిబీ, డోజర్ల సహాయంతో పిచ్చి మొక్కలు, గుండ్లు తొలగించి అద్భుతంగా రోడ్డు ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు యువకులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి బరిలో చంటి రాహుల్ కిరణ్

ఉపాధి అవకా శాలను కల్పించడంలో ముందువరసలో ఉన్నారు. ముఖ్యంగా ఆందోల్ నియోజక వర్గంలోని యువతకు ప్రోత్సహిస్తూ వారికి కావలసిన అవసరాలను తీరుస్తూన్నారు. ఈ క్రమంలోనే రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవను కొనసాగించాలనే ఆలోచనలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి జెడ్పిటిసిగా పోటీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.




**మాజీ మంత్రి హరీష్ రావు అండ..**

ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోదరుడు రాహుల్ కిరణ్ చంటి కి మాజీ మంత్రి హరీష్ రావు అండ పుష్కలంగా ఉంది. జడ్పిటిసిగా రాహుల్ కిరణ్ ను గెలిపిస్తే మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, వట్టిపల్లి మండలాలలో పట్టు సాధించవచ్చు అని కార్యక ర్తలు అనుకుంటున్నారు. మునిపల్లి జెడ్పిటిసి గా బరిలో నిలిచి విజ యం సాధించి జిల్లా పరిషత్ చైర్మన్‌గా చూడాలన్నదే ఆందోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆశయమని వారు చెబుతున్నారు.

## సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆదివారం రాత్రి జంబిగి, శంషుద్దీ న్పూర్, కం జమాల్పూర్,కుసునూర్, ఇటుక పల్లి, రాయికోడు తదితర గ్రామాల భజన మండలి భక్తులు భజన కీర్తన నిర్వహిస్తూ రాత్రంతా జాగరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భజన భక్తులందరినీ సన్మానించారు అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహిళలందరూ ఆలయ ప్రాంగణ ంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. నిర్వాహకులు ప్రతిరోజు ఉదయం నుండి సాయం త్రం వరకు దేవాలయములో అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పలువురు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల భజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియాపై అవగాహన

**సింగిల్ విండో అధ్యక్షుడు ఎస్ తిమ్మారెడ్డి**




**మల్దకల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సింగల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడవాలంటే రైతులు ఎల్‌టి, క్రాప్ లోన్లు రెగ్యులర్గా కట్టి ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు. సహకార సంఘంప్రతి సంవత్సరం వరి,కందులు మొక్కజొన్న,తదితర పంటలు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులందరూ సకాలంలో అందుబాటులో ఉన్న కేంద్రాలకు తీసుకొచ్చి అమ్మకాలు చేసుకోవాల న్నారు. రైతులకు సబ్సిడీపై యూరియా, జిలుగా, విత్తనాలు ఇవ్వడంతోపాటు రైతులకు వ్యవసాయ పనిముట్లు కూడా అందజేయడం జరుగుతుంది. ఇప్పుడిప్పుడే సంఘం లాభాల బాటలో నడుస్తుందని ప్రస్తుతం సంఘము అభివృద్ధికి రైతులందరూ సహకా రం తోడ్పాటు అందించాలన్నారు. నానో యూరియా రైతులకు యాసంగి సీజన్లో కూడా అందజేస్తామని ఎవరు కూడా ఎలాంటి అపోహాలు గురి కావద్దని తమకు కావలసిన ఎరువులు మాత్రమే తీసుకొని వాడుకోవాలన్నారు. నానో యూరియా వాడడం వల్ల పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతులు దృష్టి సారించి వాడాలన్నారు. కొంతమంది రైతులు యూరియా తీసుకొని ఇంటి దగ్గర స్టాక్ పెట్టుకొని ఉంచుతు న్నారని ఆయన తెలిపారు. 10 కోట్లు రూపాయలు 15 మందికిరైతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్,సింగల్ విండో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఐఐటి, జెఈఈ నీట్ అకాడమీ ఆవిర్భావం




**ఉర్కొండ సెప్టెంబర్ 29, (జనం సాక్షి)** నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలో శ్రీ వేంకట బాల్ రామయ్య ఐఐటి,జెఈఈ నీట్ అకాడెమీ ఆవిర్భవించింది. సోమవారం శ్రీ వేంకట బాల్ రామయ్య విద్యా సంస్థల చైర్మన్ సామల తిరుపతయ్య ఆధ్వర్యంలో శ్రీ వేంకట బాల్ రామయ్య ఐఐటి జెఈఈ నీట్ అకాడెమీ ఆవిర్భావ పూజ కార్యక్రమం జరిగింది. నూతన అకాడెమీలో ఐఐటి,జెఈఈ నీట్ సదుపాయంతో స్థానిక విద్యార్థులకు ఈ నూతన అకాడెమీలో శ్రీ చైతన్య ఇంఫినిటి లెర్న్ అకాడెమిక్ పార్ట్నర్ సమక్షంలో విద్యతో పాటు ఐఐటి జెఈఈ నీట్ ఎంట్రన్స్ కోచింగ్ అందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సామల బాల్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ ప్రతినిధి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి పూజలో హరిప్రకాష్ హారిక దంపతులు

**మానవపాడు, సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవ-పాడు మండల కేంద్రంలోని.. దసరా శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన అమ్మవారు సోమవారం సరస్వతి దేవిగా పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి పూజలో అమరవాయి గ్రామానికి చెందిన కూరా హరి ప్రకాష్ హారిక దంపతులు కుటుంబ సభ్యులతో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుచ్చయ్య శెట్టి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు.



## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి,సెప్టెంబర్ 29 (జనం సాక్షి)** అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్యర్వంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడాతూ జిల్లాలో 1,88,895 మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో, పట్టణాలలో టాం టామ్‌ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల, కలెక్టర్‌కు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు , సిడిపిఓలు అందరూ టీకా శిక్షణలు, పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు. జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాముల య్యేల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి, డిడబ్ల్యూఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 29(జనం సాక్షి)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు పాల్గొన్నారు.



## పీఎం సహాయనిధికి విరాళం

విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్ష్మీకాంత రెడ్డి సామాజిక బాధ్యతగా ప్రధానమంత్రి సహాయనిధికి విరాళం అందజేయడం అభినం దనీయమని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోరంట్ల లక్ష్మీకాం తరెడ్డి పీఎం సహాయనిధికి రూ.లక్ష విరాళంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అదనపు కలెక్టర్‌కు అందజేశారు. లక్ష్మీకాంత రెడ్డి ఇది వరకు కూడా తనకు రైతు భరోసా ద్వారా వచ్చిన డబ్బులను పలుమార్లు సీఎం సహాయనిధికి ఇచ్చినట్లు పేర్కొన్నారు. రెండు నెలలుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నందున తన వంతుగా సహకారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.



## 12న వీరశైవ లింగాయత్ ఎన్నికలు

**- వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** వీరశైవలింగాయత్ సంగారెడ్డి పట్టణ కమిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం కొత్త బస్టాండ్ ఎదురుగా శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో సంగారెడ్డి రాంనగర్ మాజీ కౌన్సిలర్ ఏబీవీపీ శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. అక్టోబర్ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కొత్త బస్టాండ్ ఎదురుగా శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ఎన్నికలను నిర్వహించడానికి తీర్మానం చేశారు. తాత్కాలికంగా ఒక ఆడాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో వెన్న చక్రేశ్వర్, పట్లోళ్ల మల్లికార్జున్, పన్యాల శివకుమార్, పోలీస్ శేఖర్, హస్కుల సతీష్, శంకుల సందీప్, కోనాపూర్ శేఖర్, యావపురం శివప్రసాద్, పోలీస్ సంతోష్ పాటిల్, ప్రభుగారి నాగరాజు పట్లోల్ల అరుణ, గొర్రెగట్టు శారద, జొన్నల వసంతలను ఆడాక్ కమిటీ సభ్యులుగా ప్రకటించారు. ఈ అర్హత కమిటీ సభ్యులు సమన్వయంతో తదుపరి సమావేశానికి పట్టణ లింగాయత్లు అందరు హాజరయ్యాలా కృషి చేయాలని జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షులు ఇప్పలపల్లి నర్సిములు తెలిపారు. ముందుగా సమాచారాన్ని అందిస్తున్నందు కు ప్రతి ఒక్క పట్టణ లింగాయత్లు తప్పకుండా ఈ ఎన్నికలకు హాజరుకావా లని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ చంద్రశేఖర్, చల్మెడ బస్వరాజ్, నర్సింలు, లడ్డు ఇందూరి గురప్ప, సంగమేశ్వర్, రవిశంకర్ మాటూరు మనోహర్, గోవు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## శిరసనగండ్ల గ్రామ పాలన అధికారిగా బాధ్యలు స్వీకరించిన రాజు

**చారకొండ, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**



శిరసనగండ్ల గ్రామానికి నూతన గ్రామ పాలన అధికారిగా (జిపిఓ)ఎట్టి రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శిరసనగండ్లలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల తహశీల్దార్ అద్దంకి సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి,గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ప్రజలకు సేవలు,పథకాలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తానని అన్నారు. గ్రామానికి సంబంధించిన పరిపాలన,ప్రభుత్వ కార్యకలాపాలు సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తానని అన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి



**వెల్దండ సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ తుమ్మలగుంట తండాకు చెందిన రాత్లావత్ కళ్యాణ్ నాయక్‌కు చెందిన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి సోమవారం చెందింది. బాధితుడి వివరాల ప్రకారం వ్యవసాయ పొలంలో మేతకు కోసం వెళుతున్న ఆవు విద్యుత్ వైర్‌కు తగలడంతో ఆవు విద్యుత్ షాక్‌కు గురై అక్కడి కక్కడే ఆవు మృతి చెందింది. ఆవు రూ. 1లక్ష 20వేలు ఉంటుందని రైతు కళ్యాణ్ తెలిపారు. ప్రభుత్వం పరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కళ్యాణ్ కోరారు.

## మనస్థాపానికి గురై ఉరివేసుకొని వ్యక్తి మృతి



**చారకొండ, సెప్టెంబర్ 29(జనం సాక్షి) :** మండలంలోని జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం వెంకటయ్య (35 )వృత్తి వ్యవసాయం సంవత్సరం క్రితం భార్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. దీనితో తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై శంషుద్దీన్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని,తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం సంవత్సరం క్రితం భార్య అలివేలు అనారోగ్యంతో మృతి చెందడంతో వంకేశ్వరం వెంకటయ్య మనస్థాపానికి గురై రాత్రి ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి చనిపోయాడని, వెంకటయ్య మరణం పై ఎవరి ఒత్తిడి లేదని కుటుంబ సభ్యులు తెలపడంతో పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ప్రాథమిక వైద్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**చారకొండ,సెప్టెంబర్29(జనం సాక్షి) :** ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యను అందించాలని డిహెచ్ఎంఓ డాక్టర్ రవికుమార్ అన్నారు. సోమవారం చారకొండ మండల ప్రాథమిక వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది హాజరును,హాస్పిటల్లో మందుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా డిహెచ్ఎంఓ మాట్లాడుతూ ప్రజలకు హాస్పిటల్ లో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా నెలవారి ప్రోగ్రాములు సక్రమంగా నిర్మించాలని వైద్య అధికారికి తెలియపరిచారు. తనిఖీలో చారకొండ ప్రాథమిక వైద్యశాల అధికారి డాక్టర్ మంజు భార్గవి,మెడికల్ అధికారి డాక్టర్ సృజన,సిహెచ్ఓ బలరాం, హెచ్ఓఎన్డి విచారి,నర్సులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వబడికి పంపాలి

**గట్టు :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతం పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన వ్యవస్థపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు ప్రజలకు,పెద్దలకు, యువతకు తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్ ప్రజలకు బాలలను, చిన్నపిల్లలను ఎవరైనా పొలాల్లో పని, వివిధ వ్యాపారాలలో పిల్లలను పనికి పెట్టుకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయమని ప్రజలకు చెప్పారు. గ్రామపంచాయతీ సెక్రటరీ రవీందర్ గౌడ్,ప్రజలు, సాంస్కృతిక ఉద్యోగులు కేశవులు, హజరత్,భూపతి, రాహుల్,పాల్గొన్నారు.



## రోజురోజుకు పెరుగుతున్న గుండె జబ్బులు

**- వయస్సుతో సంబంధం లేకుండా గుండె జబ్బు**

**- అప్రమత్తంగా ఉండాలంటున్న డాక్టర్ కృష్ణమూర్తి**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**



రోజురోజుకు గుండె జబ్బులు పెరుగుతున్నయని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంగారెడ్డి హెూప్ న్యూరో కార్డియాటిక్ ఆస్పత్రి డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా గుండె జబ్బు లు వెంటాడుతున్నయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుండె పోటు రావడానికి ప్రధానంగా పొగాకు వినియోగము ముఖ్యంగా బీపీ, షుగర్, ఉద్యోగ, వ్యాపార ఇతర కారణలతో వచ్చే మానసిక ఒత్తిడి, శారీరక వ్యయమాము లేకపోవడం, ఆన్ హెల్తీ డైట్ తీసుకోవడం ప్రధాన కారణాలు డాక్టర్ చెబుతున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 29 :**

చేర్యాల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పూల పండుగలో చివరి రోజుగా ఆడపడుచులు జరుపుకునేది సద్దుల బతుకమ్మ. ఐదురకాలుగా సద్దులు (భోజనం) తయారు చేసి గౌరీదేవికి నివేదించడమే ఈ సద్దుల పండుగ ముఖ్య ఉద్దేశం. చింతపండు, నువ్వులు, కొబ్బరి, నిమ్మకాయ వంటి వాటితో ఈ సద్దులను తయారు చేసి 9వ రోజున గౌరమ్మకు విశేష పూజలు నిర్వహించి ఐదు రకాల సద్దులతో పాటు వివిధ రకాల పిండి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. సద్దుల బతుకమ్మ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెరువులు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, బతుకమ్మ నిమజ్జనం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.





## జోగులాంబ శక్తి పీఠానికి పూర్వ వైభవం తెస్తాం

**- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ**

**మానవపాడు, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**
శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకొని ఆమె ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, అలంపూర్ శాసనసభ్యుడు విధేఅలంపూర్ శాసనసభ్యుడు విజయుడు, దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, గద్వాల సంస్థాన మనవడు రాజా కృష్ణ రాంభూపాల్, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి పూల బొకే ఇచ్చి ఘనంగా శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఆలయ ఈఓ దీప్తి, మంత్రి కొండా సురేఖని ,ఎమ్మెల్యే విజయుడు ను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు.స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యేని,మంత్రి ని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఆలయ సుందరీకరణకు రూ 48 కోట్లకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని తెలిపారు. విడతలవారీగా ఆలయా అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య, ఆలయ ధర్మకర్తలు, వేరు వేరుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తం



**మక్తల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**
మక్తల్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ తెలిపారు. ప్రజల భద్రత కోసం మక్తల్ పోలీసులు నిరంతరం పహారా నిర్వహిస్తున్నారని, ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే 100 లేదా మక్తల్ పోలీస్ స్టేషన్ నంబర్‌కు సంప్రదించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు మక్తల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీని అభివృద్ధి చేసుకుందాం

**- నాగవరం పిఎసిఎస్ అధ్యక్షుడు బి. మధుసూదన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 29 జనంసాక్షి**
అన్ని రకాల రుణాలు పెంచుకొని సొసైటీని అభివృద్ధి చేసుకుందామని నాగవరం పిఎసిఎస్ అధ్యక్షుడు బి. మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 2025-26 అర్థ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ అధ్యక్షుడు బి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా సిబ్బంది నివేదిక చదివి వినిపించారు. దీంతో ఇక్కడే పనిచేస్తున్న పాత సీఈవో కె.రవీందర్ అడ్డు తగులుతూ నాకు రావలసిన వేతనాలు ఇవ్వడం లేదని, నన్ను ఎందుకు సస్పెండ్ చేశారని, యధా స్థానంలో ఉండేందుకు కోర్టు నుండి స్టేటస్కో తెచ్చానని చెప్పారు. రైతుల అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సమాధాన మిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్లు చిన్నారెడ్డి, నరసింహ, బాలయ్య, చెన్నయ్య, సౌమ్య నాయక్, శంకరమ్మ, సంఘం పరిధిలోని గ్రామాల రైతులు, సిబ్బంది రవీందర్, విజయకుమార్, గోవింద్,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## కమిటీలు బలమైన అభ్యర్థులను సూచించాలి

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఖరారైన రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకొని ఆయా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం 5 మంది సభ్యులతో నియోజకవర్గ, మండల స్థాయి ఎన్నికల సలహా కమిటీలను నియమించడం జరిగిందని, ఆ కమిటీలు బలమైన అభ్యర్థులను సూచించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వెల్లడించారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కమిటీల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గస్థాయి సలహా కమిటీ సభ్యులుగా అశోక్ యాదవ్, బుక్క వెంకటేశం, నిత్యానందం, సర్ఫరాజ్, యాదయ్యలు ఎంపికయ్యారని, అలాగే నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు 5 మంది సభ్యులుగా కమిటీలను నియమించినట్లు తెలిపారు. మండల స్థాయి సలహా కమిటీలలోని సభ్యులు తమ పరిధిలోని రిజర్వేషన్ల ప్రకారంగా ఆయా స్థానాలలో ఒక్కొక్క స్థానానికి 2 అభ్యర్థులకు తగ్గకుండా బలమైన అభ్యర్థుల పేర్లను సూచించాలని, అభ్యర్థుల పేర్లతో కూడిన నివేదికను మండల సలహా కమిటీలు నియోజకవర్గ సలహా కమిటీలకు అందించాలని, నియోజకవర్గ సలహా కమిటీ మండల సలహా కమిటీలు ఇచ్చిన నివేదికలను సరిచూసుకొని, నివేదికను ఎమ్మెల్యేగా తనతో పాటుగా డీసీసీ, పీసీసీలకు సమర్పించాలని, మండల స్థాయి సలహా కమిటీల నివేదికలు నియోజకవర్గ కమిటీకి అక్టోబర్ 5 వ తేదీ లోపుగా సమర్పించాలని, అలాగే నియోజకవర్గ స్థాయి సలహా కమిటీ తన నివేదికను అక్టోబర్ 7 వ తేదీ లోపుగా సమర్పించాలని కోరారు. ఈ గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించ బడదని స్పష్టం చేశారు.

# మోగిన స్థానిక సంస్థల ఎన్నికల కోడ్





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 29 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వనపర్తి జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి )అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొనగా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

**జడ్పీటిసి ఎన్నికలు రెండు విడతల్లో**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేసారు. ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికలను రెండు విడతలలో నిర్వహింకానున్నారు.మొదటి విడత నోటిఫికేషన్ అక్టోబర్ 9న విలువడటం జరుగుతుంది అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమై 11వ తేదీన మూగుస్తుంది.అక్టోబర్ 23న మొదటి విడతకు ఎన్నికలు నిర్వహిస్తారు.రెండో విడత అక్టోబర్ 13న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుంది. అక్టోబర్ 15న నామినేషన్లు వేయుటకు చివరి తేదీ. రెండవ విడత ఎన్నికలు అక్టోబర్ 27 తేదీన నిర్వహించడం జరుగుతుంది.రెండు విడతలకు కలిపి ఓట్ల లెక్కింపు నవంబర్ 11వ తేదీన ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతాయి. వనపర్తి జిల్లాలోని 15 మండలాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికలు మొదటి విడతలో గోపాల్పేట, ఘనపూర్, పెబ్బేర్, పెద్దమందడి, రేవల్లి, శ్రీరంగాపూర్, వనపర్తి, ఎదుల మండలాలకు నిర్వహిస్తారు.రెండో విడతలో అమరచింత, ఆత్మకూర్, చిన్నంబావి, కొత్తకోట, మదనాపూర్, పాన్గల్, వీపనగండ్ల మండలాల్లో ఎన్నికలు ఉంటాయి. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. వనపర్తి జిల్లాలోనీ 268 గ్రామ పంచాయతిలు 2436 వార్డులకు ఎన్నికలను రెండవ, మూడవ విడతలలో నిర్వహించను న్నారు. రెండవ విడత గ్రామ పంచాయతీ నోటిఫికేషన్ అక్టోబర్ 21న వెలువడుతుంది. ఎన్నికలు నవంబర్ 4న నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది. రెండవ విడతలో ఆత్మకూరు అమరచింత కొత్తకోట గోపాల్పేట ఘనపూర్ పెద్దమందడి మదనాపూర్ మండలాలకు సంబంధించిన 135 గ్రామ పంచాయతీలు, 1216 వార్డులకు సంబంధించిన ఎన్నికలు నిర్వహిస్తారు.

మూడవ విడత షెడ్యూల్ అక్టోబర్ 25 న వెలువడుతుంది. ఎన్నికలు నవంబర్ 8న నిర్వహిస్తారు. మూడవ విడతలో రేవల్లి, ఏదుల, చిన్నంబావి, వనపర్తి, పానగల్, పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపనగండ్ల మండలా లకు సంబంధించిన 133 గ్రామ పంచాయతీలు 1220 వార్డులకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది. అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు.

## మండలంలో ఐదు ఎంపీటీసీనామినేషన్ కేంద్రాలు

**మల్దకల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**
మండలంలో 15ఎంపీటీసీ స్థానాలకు ఎంపీటీసీ పోటీ చేసే అభ్యర్థులునామినేషన్ మల్దకల్ మండలంలో ఐదు నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తెలిపారు. ఎల్కూర్ కేంద్రంలో ఎల్కూర్, నీలిపల్లి, పాల్వాయి, పెద్దపల్లి, పావనంపల్లి,మల్లెం దొడ్డి కేంద్రంలో మల్లెందొడ్డి, విఠలాపురం, తాటికుంట కేంద్రంలో తాటికుంట,పెద్దొడ్డి, శేషంపల్లి, కుర్తిరావుల చెరువు, చర్లగార్లపాడు,నాగర్ దొడ్డి, మల్దకల్ కేంద్రంలో మల్దకల్, మద్దెలబండ, పెద్దతండా, బిజ్వారం కేంద్రంలో బిజ్వారం, మేకలసోంపల్లి, దాసరపల్లి, ఉలిగేపల్లి,అడవిరావుల చెరువు, నేతివానిపల్లి, అమరవాయి, సదలోనిపల్లి, మంగంపేట గ్రామాలు వారు నామినేషన్లను కేంద్రాలలో వేయాలని ఆయన కోరారు.



# కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి సెప్టెంబర్ 29(జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణంలో 8 రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ పురపాలక సంఘం చైర్మన్ లు శ్రీశైలం సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుక తో నేర్చుకున్నారు అని ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గోప్ప విషయం అని అన్నారు. జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవర్ధన్, విజయ్ గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వాహం చడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

**పుస్తాక రూపిణిగా దర్శనం ఇచ్చిన సరస్వతీ**

**శివ్వంపేట సెప్టెంబర్ 29 జనంసాక్షి :** ఉమ్మడి జిల్లాలోనే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్ల గ్రామ శివారులోని సహకార ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వ్రత మండపంలో కొలువైన సరస్వతి అమ్మవారికి దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారి మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం విద్యా సరస్వతిగా, పుస్తక రూపినిగా అమ్మవారి రూపాన్ని అర్చక బృందం అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆ తర్వాత శక్తి స్వరూపిణికి పంచామృత అభిషేకం నిర్వహించారు. పూజలు ముగిసిన తర్వాత పిల్లలకు పుస్తక పంపిణీ చేసి ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సారా శ్రీనివాస్, ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్త శర్మ, పూజారులు శాస్త్రుల దేవి ప్రసాద్ శర్మ, శాస్త్రుల శ్రీ చరణ్ శర్మ సిబ్బంది రామకృష్ణ, పిల్లలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన వైష్ణవిదేవి అమ్మవారు**

**నారాయణపేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైష్ణవిదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వైష్ణవిదేవి అమ్మవారు. మండలంలోని సింగారం గ్రామం భవానీమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన భవానీమాత అమ్మవారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



**నేడు నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధ్యాపవీరారెడ్డి**

**ఊర్కొండ సెప్టెంబర్ 29, (జనం సాక్షి)**
బిఆర్ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి డా. చర్లకోల లక్ష్మారెడ్డి నేడు మండలంలోని ఊరుకొండ పేట, జకినాలపల్లి, బొమ్మరాజు పల్లి తదితర గ్రామాలలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధ్యాపవీరారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ఇంచార్జ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు,యువజన నాయకులు ,సోషల్ మీడియా నాయకులు ,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.



**చండికాంబ అమ్మవారు మహా సరస్వతి దేవిగా దర్శనం**



**ఝరాసంగం,సెప్టెంబర్ 29(జనం సాక్షి):**
ఝరాసంగం మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ శివారులోని రేవన సిద్దేశ్వర ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం చండికాంబ అమ్మవారు మహా సరస్వతి దేవి అలంకరణ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ నిర్వాహకులు మాతృశ్రీ మఠం శివలీలమ్మ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.వారికి ఆలయ అర్చకులు రేవన సిద్దయ్య స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**సరస్వతి మాత నమోస్తుతే**

**పాపన్నపేట, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** జ్ఞాన ప్రదాయిని చదువుల తల్లికి విశేష పూజలు నిర్వహించారు. మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం రాజగోపురంలో అమ్మవారికి ఆలయ అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుపు రంగు వస్త్రాల అలంకరణలో వనదుర్గమ్మ సరస్వతి మాతగా భక్తులకు శోభాయమానంగా దర్శనమిచ్చింది .వివిధ రకాల పుష్పాలు,హంస వాహనం,చేతిలో వీణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



**సరస్వతి దేవిగా అమ్మవారు**

**వీపనగండ్ల సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవిగా అవతారిం చిన అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గ మాత కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.





## ముప్పిరెడ్డిపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**తూప్రాన్ సెప్టెంబర్ 29(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బతుకమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మను మహిళలు ఇంట్లో తయారుచేసి భక్తిశ్రద్ధలతో ఆటలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో. తాజా మాజీ సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య, మాజీ సర్పంచి సంజీవ పుర ప్రముఖులు గ్రామ పెద్దలు మహిళలు ఈ బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ పండగ



**అల్లాదుర్గం సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** మండలం లోని బహిరన్ దిబ్బ ,చేవెళ్ల ,మాందాపూర్ తదితర గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను దేవాలయాలు, గ్రామ కూడళ్ళ వద్ద ఉంచి పెద్ద ఎత్తున మహి ళలు సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొని బతుకమ్మ ఆటలను ఆడారు. బతుకమ్మలను సమీపంలోని చెరువు, కుంటల్లో వాగులో నిమజ్జనం చేశారు. అనంతరం వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

## బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**శివ్వంపేట సెప్టెంబర్ 29 జనంసాక్షి:** మండల పరిధిలోని గోమారం తన స్వంత గ్రామం లో సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన నివాసం లో కుటుంబ సభ్యులు, కోడళ్ళతో కలిసి వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండగ వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, భిక్షపతి రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29(జనం సాక్షి):** నారాయణపేటమండలంలోని అప్పక్ పల్లి, అమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం పరిశీలించారు. అప్పక్ పల్లి గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచిన ఆ ఇంటి లబ్ధిదారురాలిని అభినందిం చారు. అప్పక్ పల్లి గ్రామానికి మొత్తం 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 16 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవల్, స్లాబ్, లెంటల్ లెవల్ లో కొనసాగుతున్నాయని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. మిగతా 34 మంది లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించలేదని, వారు కూడా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు పీడీ తెలిపారు. అలాగే అమ్మిరెడ్డి పల్లి గ్రామానికి మంజూరైన 15 ఇండ్ల నిర్మాణాలు కూడా వివిధ దశల్లో బేస్ మెంట్ లెవల్ లో కొనసాగుతున్నాయని ఆయన కలెక్టర్‌కు చెప్పారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నారాయణ పేట మండలం పురోగతి లో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29(జనం సాక్షి):** ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల అర్బన్ హెల్త్ సెంటర్ (పట్టణ ఆరోగ్య కేంద్రం)ను కలెక్టర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. సెంటర్‌లోని అన్ని గదులను పరిశీలించారు. అవసరమైన మందులు అందుబాటు లో ఉన్నాయా ? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. సెంటర్‌కు వచ్చిన పలువురు రోగులతో మాట్లా డి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను చూసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఆస్పత్రి లోని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పా టు చేయించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హెల్త్ సెంటర్ లో రక్త పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ నరసింహారావు సగరీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్దెలబండలో ఇరువర్గాల ఘర్షణ

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**



**మల్దకల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణపడి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మద్దెల బండ గ్రామంలో 377,331 సర్వే నెంబర్లు ఐదున్నర ఎకరాలభూమిని పెద్దమల్లయ్య అనే రైతు సాగు చేస్తున్నాడు. పత్తిపంట సాగు చేయగా పత్తి పంట పూర్తి కావడంతో యాసంగి పంట వేయడానికి భూమిని దున్నుతుం డగా అదే గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి మల్లయ్య పొలం దున్నుతున్న దగ్గరకు వచ్చి నాకు కోర్ట్ ఆర్డర్ వచ్చిందని అడ్డుకోగా ఇద్దరు మధ్య ఘర్షణ పాడారు. ఇరువురు కొట్లాడుకొని తీవ్ర గాయాలయ్యాయి. మురళికి, పెద్ద మల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో మహా సరస్వతి ప్రత్యేక పూజలు

**- 108 మందికి చిన్నారులకు అక్షరాభ్యాసం, 9 మందికి అన్నప్రాస**

**- మహిళలచే సాముహిక వడి బియ్యం వన్నింపు**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 29(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సోమవారం నాడు మూల నక్షత్రం రావడంతో అమ్మవారిని ప్రత్యేకంగా మహా సరస్వతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గ్రామాల నుండి వచ్చిన చిన్నారులకు 108 మందికి ప్రత్యేకంగా అక్షర ఆభ్యాసాలు, 9 మంది చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమం జరిగినట్లు శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం, కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు. అనంతరం కమిటీ అధ్యక్షులు విశ్వనాథం మాట్లాడారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేకంగా వడిబియ్యాన్ని వడిలో నింపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల గ్రామాలను వచ్చిన భక్తులందరికీ నిత్య అన్న ప్రసాద కమిటీ ద్వారా ప్రత్యేకంగా 1800 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు నరహరి బాలస్వామి, దొడ్ల ఇందుమతి, సోమిశెట్టి రవికుమార్, మిడిదొడ్డి శివశంకర్ ,మిడిదొడ్డి పాండు, కన్నెమ్మ,అనాథ బాలల రక్షణ కమిటీ అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి, ఆలయ పూజారులు నవీన్ కుమార్, పవన్ కుమార్, నితీష్ శర్మ, సిబ్బంది భూపాల్ రెడ్డి, వివిద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కృష్ణ నది వరద ప్రాంతాలను పరిశీలించిన మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్



**కృష్ణ, సెప్టెంబర్ (జనం సాక్షి):** కృష్ణ నది వరద ప్రాంతాల్లో సోమవారం మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కృష్ణ మండలం పరిధిలోని ఉన్న నది పరీవా హక ప్రాంతంలో గల పంటలు నీట మునిగాయి కావున ప్రభుత్వం వెంటనే తక్షణ సహాయం అందించి పంట నష్ట పరిహారం ఇప్పించగలరని కోరారు.ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు, ప్రభు త్వ అధికారులు వారికి తక్షణ నివాసం ఏర్పాటు చేసి ఇక్కడ ఉన్నవారిని కాలి చేయించి వాళ్లకు తగిన ఏర్పాటు చేసేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన నాయకులు గౌడి బాల్రెడ్డి భీమేష్ ఉమేష్ శివ మల్లేష్ భాస్కర్ కలీల్ బన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన చెన్నమ్మ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఉద్యమకారుడు కానుగుల జోగయ్య కుటు ంబాన్ని పరామర్శించి పూలమాల తో నివాళులు అర్పించారు. అనంతరం దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం కింద 3000 రూపాయలను కుటు ంబ సభ్యులకు అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ ఎంపీటీసీ చలిచీమల నిరంజన్,మాజీ వార్డు మెం బర్ జంగిలి యాదగిరి, యువ నాయకుడు సిర్సన గండ్ల శేఖర్, ఈదులపల్లి జగన్,కూన భాస్కర్, చలి చీమల చంద్రమౌళి,పిల్లి శ్రీను,మల్లేష్, దార రాము లు, కూన భాస్కర్,గోరటి సంజీవ పాల్గొన్నారు.

**సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆర్థిక సహాయం**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన చెన్నమ్మ మరణించిన విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాని పరామర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందిం చారు. కూన పాండు,గోరటి భరత్,మట్ట భరత్ గౌడ్ పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించండి

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**మక్తల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బహుజనుల వ్యతిరేక పార్టీని ఆ పార్టీల ఉచ్చులో పడవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. దొరల పార్టీలలో బహుజనులు గెలిచినా ఆదిపత్యం మాత్రం దొరలే ఉంటుం దన్నారు. మూడు పార్టీలు బహుజన ప్రజలను మోసం చేస్తూ, కేవలం ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను అధికారానికి దూరం చేస్తున్నాయన్నారు. బహుజన ఆత్మ గౌరవం, అధికారం కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, జిల్లా ఇంచార్జ్, గువ్వల తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, ఉపాధ్యక్షులు పరుశురాం, కోశాధికారి మల్లికార్జున్, కార్యదర్శి బస్వరాజ్, ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి, బీఎస్పీ నాయకులు గౌతం, పరుశురాం, సంజీవ్,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



**శివ్వంపేట సెప్టెంబర్ 29 జనంసాక్షి :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాలతో మండల కేంద్రమైన శివంపేటలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మహిళలు ఉదయం వారి వారి నివాసాలలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టు కొని, వివిధ ప్రాంతాల నుంచి రంగురంగుల పూలను సేకరించి, బతుకమ్మలను అద్భుతంగా పేర్చి, సాయంత్రం బతుకమ్మలకు తోడుగా పసుపు కుంకుమ బోట్లతో గౌరమ్మను సైతం అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయా గ్రామాలతో పాటు శివంపేటలో ప్రధాన కూడళ్ల వద్ద మహి ళలు బతుకమ్మ ఆటపాటలతో ఆడుతూ ఆ ప్రాంతంలో సందడి చేశారు. చివరగా స్థానికంగా ఉన్న చెరువు కట్టల పైన కూడా రాత్రి అయ్యేదాకా డీజే సౌండ్, ఎల్ఈడి లైట్ల వెలుతు రులో బతుకమ్మలు ఆడుతూ మహిళలు సంబ రాలు చేసుకున్నారు. చివరగా బతుకమ్మలను స్థానికంగా ఉన్న చెరువులలో పోయిరా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేసి, వాయినాలు అందిపు చ్చుకుంటూ, పప్పు పలారాలు సంతోషంగా పంచి పెట్టుకున్నారు.

**ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**జనం సాక్షి /కొల్చారం :** కొల్చారం మండలంలోని వరిగుంతం ఎనగండ్ల దుంపలకుంట వైమాందాపూర్ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో రంగురంగుల పూలతో బతుకమ్మలను రూపొందించి ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులలో మొదటగా ఉంచి ఆటపాటలతో బతుకమ్మలకు మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో నీ ప్రధాన దేవాలయాల వద్ద బతుకమ్మ లను ఉంచి ఆటపాటల తో బతుకమ్మ పండుగ సంబరాలు మహిళలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రధాన చెరువులలో బతుకమ్మలకు నిమజ్జనం చేశారు. వరిగుంతంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్, ఎనగండ్లలో మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్‌లో పండుగ వేడుకలలో పాల్గొన్నారు.

**ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 29 ( జనం సాక్షి)**

కొండాపూర్ మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. మండలంలోని తొగర్ పల్లి, కొండా పూర్, అనంతసాగర్, ఉత్తర పల్లి, మల్కాపూర్, మల్లెపల్లి, తదితర గ్రామాలలో సాయంత్రం సద్దుల బతుకమ్మను ఆకర్షణీయమైన పూలతో పేర్చి ఆయా గ్రామాలలోని కూడలి వద్ద గుంపులుగా చేరి బతుకమ్మ పాటలు వాడుకుంటూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను గుర్తుకు తెప్పించారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఎక్కడ కూడా ప్రమాదాలు జరగకుండా పోలీసులు, అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.







**ఘనంగా సద్దుల బతుకమ్మ**

**వీపనగండ్ల సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో 9వ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మను పూలతో అలంకరించి బొడ్డెమ్మలతో, దాండియా ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సహజ సిద్ధంగా దొరికే పూలను సేకరించి ఘనంగా అలంకరించి ఆడపడుచులు బతుకమ్మ ఆడడం జరిగింది.



## ఫర్టిలైజర్ షాప్ యజమానిని దూషించిన ఇరువురికి నగదు జరిమానా

**సంగారెడ్డి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమానిని దూషించినందుకు స్పెషల్ సంగారెడ్డి మొబైల్ కోర్టు జడ్జి టి. దుర్గారాణి కాళీదిండి ఇరువురికి జరిమానాదించినట్టు మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 2017లో మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఓ ఫర్టిలైజర్ షాప్ లో రూ. 850 ఫర్టిలైజర్ ఉద్దెర తీసుకొని, తిరిగి ఇవ్వకుండా నేరస్తులు మేతరి అంబయ్య, మేతరి కిషోర్ లను ఫర్టిలైజర్ షాప్ యజమాని అజిపల్లి నరసింహారెడ్డి ఇబ్బందులకు గురి చేసినట్టు తెలిపారు. డబ్బులు ఇవ్వకుండా ఆరు నెలల పాటు తప్పించుకుని తిరుగుతుండడంతో షాపు యజమాని డబ్బులు ఇవ్వాలని ప్రశ్నించడంతో నిందితుడు నాన బూతు మాటలు తిట్టినారని మునిపల్లి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, అప్పటి ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. కేసును స్పెషల్ మొబైల్ కోర్టు సంగారెడ్డి లో జడ్జి టి. దుర్గారాణి కాళీదిండి కేసు పూర్వపరాలు పరిశీలించి నేరస్థులకు ఏ 1.మేతరి అంబయ్య కు రూ. 5000/- , ఏ 2.మేతరి కిషోర్ కు రూ. 2000/- నగదు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. డబ్బులు కట్టని పరిస్థితిలో రెండు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. కేసు లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతీఫ్ ఉర్ రెహమాన్, మునిపల్లి పోలీస్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్ సాక్షులను, పంచులను కోర్టులో హాజరు పరిచి, సాక్ష్యం చెప్పడానికి గుడ్ వర్క్ చేసినారని ఎస్సై ఏం. రాజేష్ నాయక్ తెలిపినారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పెన్నిధి

**- చారకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలరాం గౌడ్**

**చారకొండ, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**

మండల గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చారకొండ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. బలరాం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలు అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గోరేటి శివ, మండల మైనారిటీ అధ్యక్షులు సత్తార్,నాయకులు సహదేవ్,జగన్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైకు సెట్ ఎల్ఈడీ లైట్ల చోరీ

**- కేసు నమోదు**

**శివ్వంపేట సెప్టెంబర్ 29 జనంసాక్షి:** సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల కోసం మండల కేంద్రమైన శివ్వంపేట పెద్ద చెరువు కట్టపై ఆదివారం మైక్‌లను ఏర్పాటు చేశారు. సోమవారం ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోమారం గ్రామానికి చెందిన టెంట్ హౌస్ వ్యాపారి కాముని అనిల్ బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు మైక్ సెట్‌లను, అలాగె 10 ఎల్ఈడి లైట్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్**

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 29 :**

చేర్యాల పట్టణంలో గత కొన్ని రోజుల నుండి కురిసిన భారీ వర్షాలతో కొత్త బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వరకు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నందున ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉండగా సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడిన చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నవీన్, కొత్త బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వరకు డస్టు చిన్న కంకరతో గుంతలను మొత్తం పూడ్చివేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని చేర్యాల సీఐ శ్రీను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

